::: "సుందరకాండ పఠనం" - శ్రీ త్యాగరాజ కృతి ::: (25.11.2020)

(రాగం : మధ్యమావతి)

01. పల్లవి : నగుమోము గలవాని నా మనోహరుని ।
జగమేలు శూరుని జానకీ వరుని ॥ ॥ నగుమోము ॥

02. చరణం : దేవాది దేవుని దివ్య సుందరుని ।
శ్రీ వాసుదేవుని సీతా రాఘవుని ॥ ॥ నగుమోము ॥

03. చరణం : సుజ్ఞాన నిధిని సోమ సూర్యలోచనుని ।
అజ్ఞాన తమమునణచు భాస్కరుని ॥ ॥ నగుమోము ॥

04. చరణం : నిర్మలాకారుని నిఖిలాఘ హరుని ।
ధర్మాది మోక్షంబు దయజేయు ఘనుని ॥ ॥ నగుమోము ॥

05. చరణం : బోధతో పలుమారు పూజించి నే ।
నారాధింతు శ్రీ త్యాగరాజ సన్నుతుని ॥ ॥ నగుమోము ॥

- - -